సార్..మీపిల్లల్ని మాస్కూల్లో చేర్పించండి!

-ప్రైవేట్ టీచర్ల మెడపై అడ్మిషన్ల కత్తి
-ఒకొక్కరు 10 మందిని చేర్చాలని మేనేజ్‌మెంట్ టార్గెట్
-అడ్మిషన్లు తగ్గితే ఉద్యోగం తీసేస్తామని హెచ్చరికలు
-తప్పని పరిస్థితులల్లో టీచర్ల క్యాంపెయిన్

హైదరాబాద్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోని టీచర్ల బతుకులు చిన్నాభిన్నమవుతున్నాయి. వేసవి సెలవుల్లో భార్య, పిల్లలతో సరదాగా గడ పాల్సిన టీచర్లు అడ్మిషన్ల వేటలో పడ్డారు. జూన్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే విద్యార్థుల కోసం అడ్మి షన్ల వేట మొదలైంది. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు పెట్టే రూల్స్ ఆపాఠశాలల్లో పని చేయాలో? లేక బయటకు రావాలో.. తెలియని అయోమయ పరిస్థితు ల్లో ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. దీనికి తోడు ఈ ఏడాది మండుటెండల్లో క్యాంపెయిన్ చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యా లు నెల రోజుల క్రితం నుంచే ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను క్యాంపెయిన్ పేరిట బస్తీలు, కాలనీల్లో తిప్పుతున్నారు. టీచర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట్లో పిల్లలు ఉన్నారా? ఉంటే ఏం చదువుతున్నారని అడిగి వారిని తమ పాఠశాలలో చే ర్పించాలని తల్లిదండ్రులను బతిమిలాడుతున్నారు. ఓసారి మా పాఠశాలలో వసతులు చూడండి. ఫీజులు పరిశీలించండి. ఫలితాలు చూడండంటూ ఆశ పెడుతున్నారు. కొందరు టీచర్లు వారి దగ్గర చదువుకునే పిల్లలను, వారి తల్లిదండ్రులను కూడా వదలడం లేదు. ఆ వీధిలో ఉండేవారినో, బంధువుల పిల్లలనై నాతమ స్కూలులో, కళాశాలలో చేర్పించా లంటూ ప్రాధేయపడుతున్నారు. రోజు ఫోన్ చేయడం, మెసేజ్ లు పెట్టి అభ్యర్థిస్తున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించాలి. అలా చేర్పిస్తేనే జీతాలు ఇస్తారు. లేకుంటే జీతం రాదని తల్లిదండ్రుల నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నామని వాపోతున్నారు.

జీతం లేదు.. పని మాత్రం చేయాల్సిందే..

కొన్ని స్కూల్స్ ఏడాదికి కేవలం 10 నెలలు మాత్రమే జీతాలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. కాదు కూడదంటే ఉద్యోగాలు వదిలేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. రెండు నెలల పాటు జీతాలు అందక కుటుంబాలను నడపటానికి టీచర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు తీవ్ర ఎండలతో టార్గెట్ నుంచి తప్పించుకోవ టానికి తమ సొంత ఖర్చులతో అడ్మిషన్ ఫీజులు చెల్లించి యాజమాన్యాల ఒత్తిడి నుంచి తప్పించుకుంటున్న పరిస్థితి నెలకొంది. అలాగే స్కూల్స్ ప్రత్యేక తలను గ్రాఫిక్స్‌లో చూపించడంతో పేరెంట్స్ ఆకర్షణకు లోనవుతున్నారు. డైలీ టెస్టు, ప్రతి రోజూ స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ, ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్, ఆటపాటల తోపాటు కరాటే, కల్చరల్ ప్రోగ్రాం అంటూ స్టాఫ్ పేరెంట్లకు వివరిస్తున్నారు. స్టూడెంట్‌ను చేర్పించుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకూ కేవలం స్కూల్ ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, బుక్స్ అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలు ఆన్లైన్లో ఫిక్స్ చేసిన ఫీజులని చెబుతున్నారు. దీంతో ముందుగా క్యాంపైన్ తిరిగి పిల్లలను చేర్చిన టీచర్ల పై పేరెంట్స్ ఒత్తిళ్లు పెరుగుతుండడంతో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. కావున ఇలాంటి పరిస్థితులపై విద్యాశాఖ దృష్టి పెట్టి టీచర్లపై వేధింపులు నిరోధించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు అందు తున్న ముడుపుల వల్లే చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తోంది.

జాతీయ సదస్సులు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

- డిడిహెచ్ఆర్‌సి ఎండి డా. వై.ఎస్.ఎన్.మూర్తి
-విజయవంతంగా రజతోత్సవ వేడుకలు-జాతీయ సదస్సు
-నేత్రపర్వంగా ఉర్రూతలూగించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనల్లో దృశ్యాలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : జాతీయ సదస్సులు విద్యార్థులకు ఆసక్తికరంతోపాటు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, తరచు సదస్సులు నిర్వహిస్తూ పాల్గొన్న విద్యార్థుల అభిప్రాయాలను సేకరించాలని డిడిహెచ్ఆర్‌సి మెడికల్ డైరెక్టర్ డా. వై.ఎస్.ఎన్.మూర్తి సూచించారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళాసభ (ఆంధ్ర మహిళాసభ) ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రదాన మందిరంలో రెండురోజులపాటు జరుగుతున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ రజతోత్సవ వేడుకలలో భాగంగా రెండవరోజు బుధవారం 3వ జాతీయ సదస్సు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నేత్రపర్వంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూర్తి వైద్య రంగంలో ఫిజియోథెరఫి పాత్ర చాలా కీలకమైనది, ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొందని అన్నారు. గౌరవ అతిథి డా. మంజులరావు గైనకాలజీ విభాగంలో ఫిజియోథెరఫి పాత్రని వివరించారు. సంస్థ ఉపాధ్యక్షురాలు కె.లక్ష్మీసుందరి విద్యార్థులు ప్రశ్నించే గుణాన్ని అలవరచుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ టి.జ్యోత్స్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవడంతోపాటు కృత్రిమ మేధను ఫిజియోథెరఫి చికిత్సలోనూ ప్రవేశపెట్టి వాడాలని కోరారు. చివరిగా ముఖ్యఅతిథి మూర్తిని ఘనంగా సత్కరించారు. రజతోత్సవ వేడుకల్లో చివరిగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను, విద్యార్థులను ఉర్రూతలూగించాయి.

25న ఫించన్ కేసుల పరిష్కారానికి సమావేశం

-జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి

హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న పింఛన్ కేసులను సమీక్షించి, పరిష్కరించడానికి హైదరాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పింఛన్ కమిటీ సమావేశం ఈ నెల 25 న నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ పింఛన్ సమస్యలు ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు, పింఛనుదారుల పింఛన్ కేసులను త్వరగా పరిష్కరించడానికి అన్ని శాఖల నుండి అధికారులు, పింఛన్ దారుల పూర్తి సమాచారం, సంబంధిత రికార్డులతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

చెరువులో పడిన యువకుడి ఆచూకీ లభ్యం

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ఈనెల 13న దూలపల్లి లోని లింగయ్య చెరువులో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన విధితమే. కాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులకు మృతుడి ఆచూకీ లభించింది. మృతుడు చతిస్గడ్ రాష్ట్రం కోర్బా జిల్లా యువత తాలూకా రితియాకర్ గ్రామానికి చెందిన ఊరేటి శివ (33) గత కొన్ని నెలల కిందట నగరానికి వలస వచ్చి నగరంలోని దూలపల్లిలో బహుళ అంతస్తుల సంజన అపార్ట్మెంట్స్‌లో కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నాడు. ఈనెల 11న సాయంత్రం పనులు ముగించుకొని రాత్రి 8:30 గంటలకు లింగయ్య చెరువు వద్దకు వెళ్లి మద్యం సేవించి తిరిగి వస్తుండగా ప్రమాదవశత్తు చెరువులో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నగరంలో బయటపడుతున్న హుక్కా..

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో హుక్కా కేంద్రాల దందా ఆగడంలేదు. ప్రభుత్వం నిషేధం విధించినా అనేక ప్రాంతాల్లో చాపకింద నీరులా గుట్టుగా ఈ దందా కొనసాగుతుంది. కాగా మంగళవారం సాయంత్రం 8 గంటల సమయంలో యాదగిరి, కృష్ణల పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా స్కై లైన్ కేఫ్ గుండ్ల పోచంపల్లి మేడ్చల్ మెయిన్‌రోడ్డు సమీపంలో హుక్కా అమ్ముతున్నారని సమాచారం మేరకు రైడ్ చేశారు. ఇద్దరు వ్యక్తులు హుక్కా అమ్ముతూ కనిపించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితులు ఎర్రోళ్ళ శ్రీధర్, కడమంచి మహేష్‌లు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి హుక్కా పాట్స్ 8, అల్పాజ్ గ్రేప్ ఫ్లేవర్స్ హుక్కా 8 ప్యాకెట్లు, అల్పాజ్ వాటర్‌మిలాన్ హుక్కా ఫ్లేవర్ 10 ప్యాకెట్లు, 10 స్ప్రింగ్ వాటర్ ప్యాకెట్లు, 8 హుక్కా ఫ్లేవర్స్ పెద్ద బాక్సులు, బ్రిక్స్ బాక్సులు 15, ప్రొజెక్టర్ 1, 1బిల్లింగ్ మెషిన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి

మెహిదీపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ బైరి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...కాచిగూడ నిబోలిఅడ్డకు చెందిన సుశీల గుడిమల్కాపూర్ నవోదయ కాలనీలోని జలమండలి కార్యాలయంలో స్వీపర్ గా విధులను నిర్వహిస్తుంది. సుశీలను కార్యాలయం వద్ద దించి వెళ్ళేందుకు తన కుమారుడైన అరుణ్ మనుమడు అయినటువంటి తలపాక కిషోర్ (33)లు వచ్చారు. కాగా కార్యాలయం వద్ద ఉన్నటువంటి మామిడి పండ్లను కోసేందుకు కిషోర్ చెట్టును ఎక్కగా ప్రమాదవశాత్తు చెట్టుపైనుండి కిందపడి మృత్యువాత చెందాడు. ఇతనికి భార్య ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

సోనియా రాహుల్ గాంధీలపై బిజెపి ప్రభుత్వ కక్షపూరిత చర్యలు

-ధర్నాలో పాల్గొన్న విహెచ్

ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వి.హనుమంతరావు తదితర కాంగ్రెస్ నాయకులు

నాంపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నేషనల్ హెరాల్డ్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఏఐసీసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, ఖండిస్తూ మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద పెద్దయెత్తున ధర్నా నిర్వహించారు. దేశంలో పేదప్రజలు, రైతులు, నిరుద్యోగుల గురించి పోరాడే వారిపై బిజెపి కేసులు పెడుతోందని ధ్వజమెత్తారు. ఇటువంటి దుశ్చర్యలకు భయపడతామనేది అవివేకమని, వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. టిపిసిసి ఆధ్వర్యంలో రేపు గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించినప్పటికీ వి.హనుమంతరావు మాత్రం ఈరోజే ఈడీ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించడం విశేషం.

పాతబస్తీలో నరేంద్ర మోదీ,అమిత్ షాల దిష్టి బొమ్మ దగ్ధం

లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద నరేంద్ర మోదీ,అమిత్ షాల దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

చార్మినార్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కాంగ్రెస్ ఎంపిలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఇతర నాయకుల పేర్లను దాఖలు చేయటాన్ని నిరసిస్తూ బుధవారం పాతబస్తీ లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులువలీ ఉల్లా సమేర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు కలిసి కాంగ్రెస్ ఎంపిలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కుట్ర పూరితంగా ఇరికించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా షరీప్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి కె.రవిరాజ్,చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి బోయ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్,జాఫర్ అలీతో పాటు పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బులు కొట్టు ... డబుల్‌బెడ్‌రూం పట్టు ..!

-నగరబస్తీల్లో అమాయకులను ముంచుతున్న కేటుగాళ్లు
-డబుల్‌బెడ్‌రూం, ఇతర పథకాలు ఇప్పిస్తామంటూ ఎర
-నేతలు, ఆఫీసర్లతో ఉన్న పరిచయాలను ఆసరా చేసుకుని అక్రమాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: ఓవైపు ప్రభుత్వ పథకాలు అమలులో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఉక్కుపాదం మోపుతుంటే మరోవైపు నగర బస్తీల్లోని కొందరు చోటా మోటా లీడర్లు నయా దందాను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామంటూ ఒకరు..నీకు పెన్షన్ రావడం లేదా..నేను పెట్టిస్తా కాకపోతే ఖర్చవుతుందంటూ మరొకరు ఇలా నగరంలోని పలువురు కిందిస్థాయి నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారు. తాజాగా గత ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్రూం ఇండ్లు కొన్ని ఖాళీగా ఉన్నాయని.. వాటిని ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి ఓ వ్యక్తి లక్షలు వసూలు చేశాడు. బాధితులకు అనుమానం రాకుండా ఆర్డీవోల సంతకాలు ఫోర్జరీ చేసి బోగస్ పట్టాలను కూడా అందజేశాడు. అయితే ఇండ్లు వచ్చాయనే ఆనందంతో అక్కడికి వెళ్లిన తర్వాత అసలు విషయం బయటపడటంతో బాధితులు లబోదిబోమన్నారు. చివరకు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. సంకర్షన్ దాస్ అనే వ్యక్తి 20 ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం కుటుంబంతో సహా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలోని వెంకటగిరిలో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న సమయంలో అక్కడ ఆఫీస్ బాయ్ గా పనిచేసిన నాగ రాజు రెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇటీవల సంకర్షన్ దాస్‌ను కలిసి నాగరాజు.. గత ప్రభుత్వ హయాంలో కట్టిన కొన్ని డబుల్ బెడ్రూం ఇండ్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఇప్పిస్తానని నమ్మబలికాడు. తనకు జీహెచ్ఎంసీ హెడాఫీస్‌లో పనిచేస్తున్న ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తి తెలుసని, అతనికి ఉన్న పరిచయాలతో రాజేంద్ర నగర్, మల్కాజ్‌గిరి తదితర ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్రూంల్లో ఖాళీగా ఉన్న వాటిని అలాట్ చేయిస్తానని చెప్పాడు. ఇందుకోసం ఒక్కో ఇంటికి రూ.4 లక్షల దాకా ఖర్చవుతుందని తెలిపారు. అడ్వాన్స్‌గా రూ.2లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అతని మాట నమ్మిన సంకర్షన్ దాస్ గత ఏడాది ఏప్రిల్‌లో రూ.1.5లక్షలు చెల్లించాడు. అనంతరం తనతో పాటు మరో 10 మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పించాలని నాగరాజును సంకర్షన్ దాస్ కోరాడు. వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తానని నాగరాజు హామీ ఇచ్చాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో వారికి ప్రదీప్ రెడ్డిని పరిచయం చేయడంతో పాటు.. ఒక్కొక్కరి నుంచి రూ.2లక్షల చొప్పున 20 లక్షల దాకా వసూలు చేశాడు. ఆతర్వాత వారికి రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి మండలాల పరిధిలో ఇండ్లు వచ్చాయని నాగరాజు చెప్పాడు. అంతేకాకుండా డబుల్ బెడ్రూం కేటాయించినట్లుగా ఆర్డీవో సంతకాలు ఫోర్జరీ చేసి ఇళ్ల పట్టాలు కూడా అందజేశాడు. ఆ పత్రాలు చూసి తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చాయని ఎంతో సంతోషించారు. వెంటనే తమకు కేటాయించిన ఇండ్లను చూసేందుకు వెళ్లారు. ఇటీవల ఆయా ప్రాంతాలకు వెళ్లి చూడగా.. అదంతా బోగస్ అని తేలింది. దీనిపై రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి ఆర్డీవోలను కలవగా తాము ఎలాంటి పట్టాలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు సీపీఎం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యదర్శి సాయి శేషగిరిరావుతో కలిసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పరిచయాలను ఆసరగా చేసుకుని..

స్థానిక ప్రజాప్రతినిధులతో ఉన్నపరిచయాలను ఆసరాగా చేసుకుని పలువురు కింది స్థాయి నేతలు ఈఅక్రమాలకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు బస్తీల్లో పాదయాత్రలు, మీటింగ్‌లు నిర్వహించినప్పుడు వారిని పేరుపెట్టి పిలవడం, వారితోరెండు నిమిషాలు అలా మాట్లాడడం సహజమే. అయితే వీరు వారికి దగ్గర మనుషులైనట్లుగా ప్రవర్తిస్తూ ఆపరిచయాన్ని పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. దీన్ని ఆసరగా చేసుకుని మంత్రి తెలుసు ఎమ్మెల్యే తెలుసు,కార్పొరేటర్ మనోడే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. వారి సిఫారస్‌తో పథకాలు ఇప్పఇస్తామంటూ దరఖాస్తులు భర్తీ చేయడం దగ్గరనుంచి చెక్కు వచ్చేంత వరకు వివిధ దశల్లో డబ్బులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నారు. వీరి అరాచకాలకు బయపడి లబ్దిదారులు అడిగినంత చెల్లిస్తున్నారు.

22 నుంచి సిఎస్ఐఆర్ స్టార్టప్-2025

వివరాలను వెల్లడిస్తున్న సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరి, ఐఐసీటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా. ప్రకాష్ కుమార్ ఇతర శాస్త్రవేత్తలు

తార్నాక, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సియస్ఐఆర్ ప్రయోగశాలలు స్టార్టప్ కాన్ క్లేవ్ 2025ను నిర్వహించనున్నారు.సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందికూరి, ఐఐసీటీ డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి, ఎన్జీఆర్ఐ డైరెక్టర్ డా. ప్రకాష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం తార్నాకలోని ఐఐసీటీ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి సిఎస్ఐఆర్ స్టార్టప్ 2025కు సంభందించిన వివరాలను వారు చెప్పారు. సియస్ఐఆర్ "క్యటలైజింగ్ ఇన్నోవేషన్, కనెక్టింగ్ ఎకోసిస్టమ్స్" అనే థీమ్ స్టార్టప్ కాన్ క్లేవ్ హైదరాబాద్ 2025ను నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. భారతదేశ పరిశోధన, సాంకేతికత వ్యవస్థలో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను పెంపొందించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సియస్ఐఆర్ ఐఐసిటి, సియస్ఐఆర్ సిసియంబి, సియస్ఆర్ ఎన్‌జీఆర్ఐ నిర్వహించే ఈ కానెక్లేవ్ ఈ నెల ఏప్రిల్ 22, తేదీలలో తార్నాక లోని సియస్ఐఆర్ ఐఐసిటిలో జరుగుతుందన్నారు. ఇందులో వ్యవస్థాపకులు, పరిశ్రమ అగ్రగాములు, పరిశోధకులు, విధాన రూపకర్తలను కలిపి తమ తమ పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి, అందరితో కలిసి పనిచేయడానికి మరియు సహకార అవకాశాలను అన్వేషించడానికి అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 22న భారత ప్రభుత్వ విజ్ఞాన మరియు శాస్త్రసాంకేతిక మంత్రిత్వ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఏప్రిల్ 23న జరిగే కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి, ఎంపీ. ఈటల రాజేందర్, తెలంగాణ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరు కానున్నట్లు చెప్పారు."భారతదేశ పరిశోధన, సాంకేతికత వ్యవస్థలో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను పెంపొందించడం ఈ కాన్ క్లేవ్ లక్ష్యం అన్నారు. వివిధ సంస్థలు, సాంకేతికతలను, ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన మూడు సియస్ఐఆర్ ప్రయోగశాలల ద్వారా అభివృద్ధి చేయబడిన వాటిని కూడా ప్రధానంగా ముందుకు తెస్తుంది" అని అన్నారు. అనంతరం సియస్ఐఆర్ సిసియంబి సంచాలకులు డాక్టర్ వినయ్ నందికూరి మాట్లాడుతూ "నగరంలోని మూడు సియస్ఐర్ ప్రయోగశాలలతో కలిసి పనిచేస్తున్న నగరంలోని డీప్‌టెక్ స్టార్టప్‌లను ఈ కార్యక్రమంలో ప్రధానంగా ముందుకు తేవాలనుకుంటున్నామన్నారు. అవి ఆరోగ్య సంరక్షణ, రసాయన,భూభౌతిక రంగాలలో దోహదం చేస్తాయని చెపాపరు. యువత వారి నుండి ప్రేరణ పొంది మరిన్ని వ్యవస్థాపక మార్గాలను ఎంచుకునేందుకు ఇది దోహదపడుతుందన్నారు. "సియస్ఐఆర్ ఎన్‌జీఆర్ఐ సంచాలకులు డాక్టర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, "ఎన్‌జిఆర్ఐ యొక్క పరిశోధన మరియు అభివృద్ధి యత్నాలకు పరిశ్రమ, విద్యాసంస్థల యొక్క నిజమైన భాగస్వామ్య పక్షాలు, విద్యావేత్తలు, విద్యార్థులు ప్రేరకశక్తిగా ఉన్నారని పేర్కొన్నారు. జరగబోయే స్టార్టప్ కార్యక్రమం భూకంప ప్రమాదాలను తగ్గించడం,భారతదేశ అమృత్ కాల్ లో భూగర్భజలాలు మరియు భూఉష్ణ శక్తితో సహా వనరుల అన్వేషణ మరియు నిర్వహణను ఆదర్శీకరించే లక్ష్యంగా కీలకమైన పరిశోధన మరియు అభివృద్ధి పరిష్కారాలపై సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి సమన్వయంతో పని చేయండి

- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్
- నిధులు ఎన్నైనా సరే నీటి ఇబ్బందులు రాకుండా చూడండి

బండ్లగూడ కార్పోరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్.

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : వేసవి కాలంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశించారు. బుధవారం బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని బండ్లగూడ, శంషాబాద్, మణికొండ, నార్సింగి, తుక్కుగూడ, జల్‌పల్లి, ఆదిభట్ల, బడాంగ్‌పేట, మీర్పేట్, పెద్ద అంబర్‌పేట, తుర్కయాంజిల్ మున్సిపాలిటీల అధికారులతో మంచినీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ఈ వేసవిలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఎన్ని నిధులు వెచ్చించినా సరే నీటి ఇబ్బందులు రాకుండా విధులు నిర్వహించాలన్నారు. అత్యవసరమైతే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. జల మండలి అధికారులు, మున్సిపల్ అధికారులు అంతా కూర్చొని ప్రతీ వార్డులో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎండల తీవ్రత కారణంగా ఇళ్లల్లోని బోర్లు ఎండిపోయాయని, జల మండలి అధికారులు నీటి క్వాంటిటిని పెంచి సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని మున్సిపాలిటీలో కమీషనర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

యాదవ సంఘాన్ని బలోపేతం చేయాలి

నియామకపత్రాలను అందచేస్తున్న గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం

గోషామహల్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త:
గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో 19 నియోజ వర్గాలకు యాదవ సంఘం అధ్యక్షులను నియమించి నియామక పత్రాలను అందచేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ యాదవసంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్‌యాదవ్ తెలిపారు.ఈమేరకు జాంబాగ్‌లో ఉన్న యాదవ సంఘం కార్యాలయంలో గ్రేటర్‌లోని 24 నియోజకవర్గాలలో 19 నియోజకవర్గాలకు యాదవ సంఘం అధ్యక్షులను చైర్మన్ చిట్ట బోయిన నందకిషోర్ యాదవ్,ట్రస్ట్ సభ్యులు వుశ్కెల కిషన్‌యాదవ్,పొటెల్ కృష్ణయాదవ్,గోపాల్‌యాదవ్,ఏశం మనీష్‌యాదవ్,అందెలశైలేందర్ యాదవ్,గోకుల రామారావు యాదవ్‌ల సమక్షంలో నియామక పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు విద్య,రాజకీయ,ఆర్థిక రంగాలతోపాటు ఇతరులకుఉపాధి కల్పించే రంగాలల్లో ముందు ఉండాలన్నారు.జనాభా ప్రతిపాధికపైన యాదవులకు రాబోయే సర్పంచ్,జెడ్‌పిటిసిలు,ఎంపిటిసిలు టిక్కెట్లు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు వి.పాండుయాదవ్,చిట్టబోయిన లడ్డు యాదవ్, కన్నెరమేష్ యాదవ్,జి.శ్రీనివాస్ యాదవ్,19 నియోజకవర్గాల యాదవ్ సంఘం కొత్త అధ్యక్షులుపాల్గొన్నారు.

డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

అత్తాపూర్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: ప్రజాసమస్యలను పరిష్కరిస్తు డివిజన్‌లో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుతుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.డివిజన్‌లోని కోకతట్టిప్రాంతంలో వర్షం నీటి కాలువ పనులను పరిశీలించారు.రాబోయే వర్షా కాలంలో వర్షాలు కురిస్తే వర్షం నీరుసాఫీగా వేళ్లేందుకుగాను వర్ష నీటి కాలువ పనులను చేయించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

13వ రోజు సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

నిజాంపేట్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ 13,14వ డివిజన్లోని 13వ రోజు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నవ్య, జగదీష్ యాదవ్, జగన్ యాదవ్, చౌదరి, చిట్ల దివాకర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, టేకుల ప్రవీణ్ రెడ్డి, వర్మ రాజు, వీరబాబు, టైగర్ సత్తి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరి సత్య, కృష్ణమరాజు, శ్రీశైలం యాదవ్, పితాని శ్రీనివాసరావు, మల్లికార్జున్, కోటేశ్వరి, సయ్యద్ రఫత్, అలి, వెంగయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధితో కార్పొరేట్ వైద్యం : రామకృష్ణారెడ్డి

మణికొండ శివాజీ నగర్‌కు చెందిన నాగజ్యోతికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఫ్లోరన లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి.

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సీఎం సహాయ నిధితో పేదలు కార్పొరేట్ వైద్యంను పొందుతున్నారని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మణికొండ శివాజీ నగర్‌కు చెందిన కె.నాగజ్యోతి కొంత కాలంగా అనారోగ్యం పాలవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆమెకు రూ.60.వేల సీఎం సహాయ నిధి చెక్కును రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయ నిధి వరంగా మారిందన్నారు. పేదలంతా పెద్ద ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఈ సీఎం సహాయ నిధి ఉపయోగకరంగా మారిందన్నారు. పేదలంతా సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నాయకులు బుద్దోలు శ్రీరాములు, కుమార్, లక్ష్మీశ్రీ, శ్రవన్, విజయరెడ్డి,శివగంగ,సంతోష్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లు అధికారికంగా అమలు అభినందనీయం: సురేందర్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త
మూడు దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాల ఫలితంగా అంబేద్కర్ జయంతిరోజున ఏబీసీ వర్గీకరణ చట్టంగా ఆమోదం పొందటం అభినందనీయమని బిహెచ్ఈఎల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి,సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్లు కల్పించారని ఆయన కొనియాడారు. నేడు అదే రిజర్వేషన్ ఫలాలు అన్ని వర్గాల్లో ఉన్న పేద,దళిత వర్గాలకు సమానంగా అందాలనే సంకల్పంతో మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పీఎస్ పోరాటంతో ఎస్సీ రిజర్వేషన్‌ను ప్రభుత్వం ఆమోదించటం శుభపరిణామమన్నారు. రిజర్వేషన్ అమలు ఫలితంగా అన్ని వర్గాల ఎస్సీ ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మందకృష్ణ మాదిగకు,ఎమ్మార్పీఎస్ పోరాట యోధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా కుసుమాలకు వివేకానందుని చేయూత

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త
ప్రజా సేవకుడు, విద్యాభ్యాస ప్రేరకులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్థిక చేయూతతో వైద్య విద్యను పూర్తిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచింది సంధ్య. సూరారం 60 గజాలు తెలుగు తల్లి నగర్‌లో నివాసముండే ముదిగొండ లక్ష్మయ్య, లక్ష్మమ్మలకు నలుగురు సంతానం. వీరిలో మొదట ముగ్గురు ఆడపిల్లలు ఝాన్సీ, సంధ్య, కళ్యాణి గాక, ఒక అబ్బాయి ఆదిత్య. కుటుంబంలో కొందరు ఆడపిల్లలను భారంగా భావించి చూసే సమాజంలో ఆ పిల్లల తండ్రి లక్ష్మయ్య మాత్రం దినసరి కూలీగా పనిచేసుకుంటూ తమ పిల్లలను ప్రోత్సహిస్తూ వారి ఆశలకు రెక్కలు తొడుగుతూ సమాజంలోని ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా చదివించారు. చిన్ననాటి నుంచి చదువులో చాలా చురుకుగా ఉండే సంధ్య 2016వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 9.5 పాయింట్స్‌తో ఉత్తీర్ణత సాధించారు. ఆ తర్వాత సైన్స్ విభాగంలో అత్యంత కఠినమైన బైపీసీ విభాగాన్ని ఎంచుకొని 2016 నుంచి 18 వరకు గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించింది. ఆ తర్వాత 2018 నుంచి 2019 వరకు గౌలిదొడ్డి, గురుకుల పాఠశాలలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 2019లో జరిగిన నీట్ పరీక్షలో 4,545వ ర్యాంక్ సాధించి ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ సీటును సాధించింది. అయితే అప్పటికే భారంగా బతుకు జట్కబండిని తీసుకొస్తున్న లక్ష్మయ్యకు చదువులలో పిల్లలు సాధిస్తున్న విజయాలను చూసి మురుస్తూనే మరోవైపు వైద్య విద్య పూర్తి చేసేందుకు కట్టవలసిన ఫీజు కట్టలేక సతమతమవుతున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని ఆశ్రయించగా విద్యార్థిని



సంధ్యను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

సంధ్యకు వెన్నుదండగా నిలుస్తూ నీ వెంట నేనుంటానంటూ విద్యార్థిని సంధ్యాను ప్రోత్సహిస్తూ నాలుగు సంవత్సరాల వైద్య విద్యకు అవసరమయ్యే అన్నీ ఖర్చులను తానే పూర్తిగా భరిస్తూ ప్రోత్సహించారు. ఈ క్రమంలో విద్యార్థిని సంధ్య ఇటీవల వైద్య విద్యను పూర్తిచేసి ఎంబిబిఎస్ పట్టాను పొందింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థిని సంధ్య కుటుంబ సభ్యులతో బుధవారం కలిసి తాను సాధించిన విజయాలను తెలియజేస్తూ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఆడపిల్లలు, మగ పిల్లలు అంటూ ఎవరిని తక్కువ, ఎవరిని ఎక్కువ చేసి చూడవద్దని అన్నారు. పేదరికంలో పుట్టి వైద్య విద్యను పూర్తి చేయాలన్న సంధ్య ఆశయం తనకు బాగా నచ్చిందని, చదువు పట్ల మక్కువ ఉన్న ఇలాంటి పిల్లలే భావితరాలకు ఆదర్శమని, వారిని ప్రోత్సహించినట్లయితే మరింతమంది పేదలకు వైద్యాన్ని అందించడంతోపాటు రాబోయే తరాలకు మంచి స్ఫూర్తిని పంచిన వారమవుతామన్నారు. సంధ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

బిఆర్ఎస్ రజతోత్సవాలకు భారీగా తరలిరావాలి : కార్తిక్‌రెడ్డి

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లులో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవాలకు భారీ ఎత్తున తరళి రావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ నాయకత్వంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్తిక్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25.ఏళ్ల కాలంలో టీఆర్ఎస్, బిఆర్ఎస్‌లు సాధించిన ఘనతలు గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఉద్యమ పార్టీగా పుట్టి రాష్ట్రంను సాధించి, ఫక్తు రాజకీయ పార్టీగా మారి పదేళ్ల పాటు తెలంగాణకు సుపరిపాలన అందించిన పార్టీ బిఆర్ఎస్ అని వివరించారు. మాజీ సీఎం

బిఆర్ఎస్ రజతోత్సవాలకు భారీగా తరలిరావాలని సూచిస్తున్న రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి.

కేసీఆర్ ఆమరణ దీక్ష చేసి, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించుకు తీసుకు వచ్చారన్నారు. ఓరుగల్లు సభకు భారీ ఎత్తున మణికొండ కార్యకర్తలు తరళి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణానికి భూమిపూజ

-పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ ఏప్రిల్ 16,ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోని ముందకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లి న్యూఫ్రెండ్స్ కాలనీ అసోసియేషన్ లో శ్రీ వీరాంజనేయస్వామి స్వయంభు దేవస్థానం నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరూ కూడా భక్తిమార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు,భక్తులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత ఊరడమ్మ ఉత్సవాలు

నవాబుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మీనపల్లికలాన్‌లో నిర్వహిస్తున్న గ్రామదేవత ఊరడమ్మ ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈనెల 11నుండి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. 11న శుక్రవారం బోడ్రాయి త్రిష్టాపన, అఖండ దీపారాధన, గంగాసేకరణ, గోపూజ, ఆలయప్రవేశం, మహాగణపతి పూజ, తదితర కార్యక్రమాలు, 12న సుప్రభాతసేవ, ప్రతిష్ఠమూర్తుల అభిషేకం, అవాహిత మంటపదేవత పూజలు, 13న వృషభలగ్నమున యంత్ర ప్రతిష్ఠ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం, తదితర రార్యక్రమాలు, 14న ఆయా గ్రామాల భక్తులచేత భజన కార్యక్రమాలు. 15న బోనాలు, బుధవారం జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్ తదితర నాయకులు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఆసాంతం అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. బోనాల ఊరేగింపు ప్రధాన వీధుల గుండా సాగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మానికిరెడ్డి, పెంటయ్య, మాజీ ఎంపిటీసి వెంకట్‌రెడ్డి, నాయకులు సంగమేశ్వర్, సురేష్‌గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములు అమ్ముకున్నారు

కీసర, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
పేదలు భూములను బిఆర్ఎస్ నేతలు అమ్ముకున్నారని నాగారం మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. బుధవారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ఓల్డ్ విలేజ్‌లో జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల బిజెపి నాయకులు విమర్శించడంతో కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ,ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపు మేరకు దేశం మెత్తం గ్రామగ్రామాన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ యాత్రలను చేపట్టి బిజెపి నాయకులు చేసిన విమర్శలను ఖండిస్తున్నట్లు తెలిపారు. అందులోభాగంగానే నాగారం మున్సిపాలిటీలో యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అక్రమాలనుచూసి ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఎన్నుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అందులో భాగంగానే కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హమీమేరకు ఉచిత బస్సుప్రయాణం, ఉచిత కరెంటు, సిలిండర్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన దీక్ష

కీసర, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రిజిస్ట్రేషన్ పద్ధతిని మార్చి స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలలో పనిచేస్తున్న దాదాపు 30వేలమంది డాక్యు మెంట్ రైటర్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఈ స్లాట్‌బుకింగ్ పద్ధతిని ఉపసంహరించుకోవాలని బుధవారం కీసర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు ప్లకార్డులు పట్టుకుని ధర్నాకుదిగారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు 30సంవత్సరాలనుంచి డాక్యుమెంట్లు చేసుకుంటూ బతుకుతున్నామని మాపొట్ట కొట్టవద్దని లైసెన్స్ సిస్టం ఏర్పాటుచేసి లైసెన్సులు ఇచ్చి డాక్యుమెంట్‌చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. లేనిచో డాక్యుమెంట్ రైటర్లు గత ప్రభుత్వంలో చేసినట్టే మహాధర్నాకు దిగి మాహక్కులని సాధించుకుంటామని రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సబ్‌రిజిస్ట్రార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో దాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

ఈర్లపల్లి మహిళాసంఘం గ్రామకమిటీ ఎన్నిక

దుద్యాల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో మహిళా సంఘం గ్రామ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈర్లపల్లి, నాణ్య నాయక్ తాండ, సంట్రకుంట తండాలకు సంబంధించిన 27 స్వయం సహాయక సంఘాలకు చెందిన ముఖ్య సభ్యులు పాల్గొని కమిటీని ఎ న్నుకున్నారు. అధ్యక్షురాలిగా సరిత, కార్యదర్శిగా పద్మమ్మ, కోశాధికారిగా వీజీబా యిల ఎ ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షురాలు సరిత మాట్లా డుతూ మహిళా సంఘాలలో ఎలాంటి అవకతవకలులేకుండా చూసు కుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సిసి రామచం ద్రయ్య, బిఓఏ మల్కప్ప, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యంనాంపేట్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి దేవాలయ కమిటీ చైర్మన్ నర్రి శ్రీశైలం కురుమ, కాంగ్రెస్ మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, మున్సిపల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవి, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి, సహదేవ్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఎం. శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ దర్శన్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, ఆనంద్ గౌడ్, బద్దం నర్సింహారెడ్డి, బాస్కర్‌రెడ్డి, నరేందర్, నక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:
తమభూములు తిరిగి ఇప్పించాలని డిమాండ్‌చేస్తూ కొండకల్ తండా వాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈసంద ర్భంగా బుధవారం 96వ రోజు దీక్షల్లో పలువురు గిరిజనులు కూర్చొని మాట్లాడారు. గత మూడునెలలుగా ఎండ, వాన,చలిని లెక్క చేయకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నిరుపేదలకు అండగా ఉండాల్సిన అధికారులు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ తమ భూములను కట్టబెట్టారని, న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ భూములు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలపై కమిషనర్ సమీక్ష

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పతకాలపై బుధవారం కమీషనర్ శరత్‌చంద్ర సమాక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మంచినీటి ఇబ్బందులు ఎదురవకుండా జల మండలి అధికారులు నీటి క్వాంటిటీని పెంచి సరఫరా చేయాలన్నారు. వార్డుల వారీగా మంచినీటి సమస్యపై చర్చించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు రీవేరిఫికేషన్, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్‌టైజ్‌మెంట్ పన్నుల వసూళ్లు, పర్మనెంట్ మైగ్రేషన్ పెన్షన్ వేరిఫికేషన్, మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, పారిశుద్య నిర్వాహణ, ట్రేడ్ లైసెన్సుల జారీ, స్వచ్ఛ సర్వేక్షణ్-25 సిటిజన్ ఫీడ్ బ్యాక్, ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్స్, ఆన్ అసండ్, అండర్ అసైండ్ పన్ను విధింపు, అభివృద్ధి పనుల పురోగతి, వన మహోత్సవం లక్ష్యాలు, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వాహణ, ఆర్థిక సంవత్సరం-26లో టార్గెట్స్, వీధి

బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

దీపాల నిర్వాహణ, మరమ్మత్తులు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సి సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణాలపై చర్యలు, కోర్టు కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిఇఇ యాదయ్య, సెక్షన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణం కాకుండానే ప్రైవేట్ స్కూల్‌లో డొనేషన్ల వసూళ్లు

-గౌతమ్ మండల్ స్కూల్‌కు తాళం వేసిన విద్యాశాఖ అధికారులు

అత్తాపూర్ ఏప్రిల్ 16,ప్రభాతవార్త :
రాజేంద్రనగర్ మండల పరిధిలోని శివరాంపల్లిలో పర్మిషన్ లేని స్కూల్‌ను సీజ్ చేయాలని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం శివరాంపల్లిలోని గౌతమ్ మండల్ స్కూల్ లో సరైన సౌకర్యాలు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటుండడంతో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్ర నగర్ మండల కేంద్రంలో సరైన పర్మిషన్ లేకుండా సరైన భవన నిర్మాణం కాకుండా ఒక రూమును ముస్తాబు చేసి పిల్లల నుంచి లక్షల రూపాయలు డొనేషన్ తీసుకుంటున్నటువంటి శివరాంపల్లి గౌతమ్ మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంఈఓను కోరాడం జరిగిందని ఆయన చెప్పిన వెంటనే స్పందించి వారి సిబ్బంది స్కూల్ దగ్గర పంపించి లాక్ వేయించారని పేర్కొన్నారు.అదేవిధంగా రాజేంద్రనగర్ మండల కేంద్రంలో అనేక స్కూల్లో ముందర టెక్నో టాలెంట్. అనేటటువంటి పర్మిషన్ లేనటువంటి తోకలను తగిలించుకొని మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ లక్షల రూపాయలను దోచుకుంటున్నారని మరి

యు ప్రైవేట్ పాఠశాలలో బుక్‌లు, పెన్నులు, దుస్తుల, దందా జోరుగా జరుగుతుందని దీనిపైన వెంటనే డీఈఓ స్పందించి టాక్స్ స్పోర్ట్స్ వేసి ప్రవేట్ స్కూల్ ను తనిఖీ చేసి వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం. నాయకులు ఆంజనేయులు సురేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరలు పాల్గొన్నారు.

టిపిసిసి ఆధ్వర్యంలో ధర్నా

-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

జీడిమెట్ల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త
నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్‌లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈ.డి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో కుత్బు

కులమతాలకన్నా మానవత్వమే గొప్పది : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లిలో చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో యువత ముందుకు వచ్చి పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో గురువారం బోయిన్‌పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్య క్షుడు జంపన ప్రతాప్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీగణేష్ ఫౌండేషన్ పేరుతో 15 సంవత్సరాల పాటు చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతోనే ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యానన్నారు. మండుటెండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలలో స్వచ్ఛమైన చల్లని నీరును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.సంతోష్ యాదవ్, భద్రినాథ్ యాదవ్, అరుణ్ యాదవ్, రేపాల వెంకటేశ్వర్లు, సదానంద్, మారుతీ గౌడ్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వేధింపులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలి : అడిషనల్ డిసిపి అశోక్

మారేడ్‌పల్లిలో యూనిసెఫ్ ర్యాలీని ప్రారంభిస్తున్న సిఐ నోముల వెంకటేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు ఽసమాచారం అందించాలని ఉత్తర మండలం అడిషనల్ డిసిపి పగడాల అశోక్ తెలిపారు. యూనిసెఫ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బ్లూ అంబ్రెల్లాను పురస్కరించుకొని సికింద్రాబాద్ జెబిఎస్ ఽసమీపంలోని పికెట్ పార్కు నుంచి మారేడ్‌పల్లిలోని డిసిపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనర్ బాలబాలికలు లైంగిక వేధింపుకు గురైనట్లైతే వెంటనే పోలీసులకు ఽసమాచారం అందించాలన్నారు. ఫోక్ ్చట్టం కింద కేసు నమోదు చేస్తామన్నారు. మైనర్లపై లైంగిక వేధింపులు జరుగకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేష్, ఎస్.లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు 2 వేల 18

మెహిదీపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని కులాల వారికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుండడంతో నిరుద్యోగ యువతీ, యువకులు వేలాదిగా దరఖాస్తులు చేసుకున్నారు. ఈనెల 14వ తేదీ గడువు ముగిసే నాటికి ఆసిఫ్ నగర్ మండల పరిధిలో 2 వేల 18 దరఖాస్తులు రావడం జరిగిందని ఆసిఫ్ నగర్ మండల తహసిల్దార్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ 474, ఎస్టి 27, బిసి 901, ఈబీసీ 05, మైనార్టీ 611 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు.

మరకత శ్రీలక్ష్మీ గణపతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆలయంలో బ్రహ్మోత్సవం క్రతువు

అల్వాల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: అల్వాల్ కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి పర్యవేక్షణలో జరుగుతాయి. మొదటి రోజు బుధవారం సుప్రభాత సేవ, విశేష అభిషేకం, గోపూజ, కలశస్థాపన, చతురావృత తర్పణాలు, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర స్వస్తి, పుణ్యాహవాచనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట తదితర క్రతువులను పండితులు నిర్వహించారు. గురువారం సుప్రభాత సేవ, విశేష అభిషేకం, స్థాపిత దేవతా పూజలు ప్రధానంగా ఉంటాయి. ఆఖరి రోజు శుక్రవారం భక్తులుచే మహాలింగార్చన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, పుష్పయాగం, దీక్షకా మియోకం, శాంతి కళ్యాణం తదితర కార్యక్రమాలు ఉంటాయని డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. అన్నదానం ట్రస్టీకు భక్తులు విరివిగా విరాళాలు అందించాలని ఆయన కోరారు. పూజా కార్యక్రమాలు అన్న వితరణ పాల్గొనదలిచిన వారు ముందుగా ఆలయ నిర్వాహకులను సంప్రదించాల్సి ఉంటుంది.

ఆపన్న హస్తం సిఎం సహాయ నిధి

- పిఎసి చైర్మన్ గాంధీ

లబ్ధిదారులకు చెక్కును వంపిణీ చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నిరుపేదలకు ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీకి చెందిన మడపతి దివ్యకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల్ని ఇబ్బంది పెడితే ఉపేక్షిచేదిలేదనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని, గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని వాపోయారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక పోగా, తామంతా బోర్లు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసమని, వారికి మంచినీరు ఇవ్వక వారు

ఎమ్మెల్యే మాధవరంకు తమ గోడును వెల్లబోసుకుంటున్న మహిళలు

వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి కేసులు పెట్టడం విచారకరమన్నారు. అధికారులు, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని, తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని, ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తేలేదని మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : హర్షద

మహేంద్రహిల్స్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అడ్డగుట్ట,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ప్రాంచైస్ ఓనర్స్ బండ్రెడ్డి హర్షద సురేశ్‌లు తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌బాలంరాయిలో యూరో కిడ్స్ ప్రీ స్కూల్,స్నేహ డెంటల్ స్కూల్, ఇండియన్ టెంటల్ అసోసియేషన్ (డెక్కన్) బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో డెంటల్ ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఓనర్స్‌ప్రిన్సిపాల్ దివ్య గౌరిశెట్టి, అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ వి.అర్జున్ యాదవ్, డాక్టర్ క్రాంతీ రోగులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీ కిషన్ మాదిగ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణపై అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యంతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించినందుకు తోపులాటలో మాదిగ మహిళా అధ్యక్షురాలు భారతి మాదిగ మృతి చెందాడు. దాంతో చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారులపై అక్రమంగా పెట్టిన కేసులకు హాజరైనట్లు కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ తెలిపారు.

అనాథ వృద్ధులను ఆదుకోవాలి : సదాకేశవరెడ్డి

మడ్‌పోర్ట్‌లో వృద్ధులకు అన్నదానం చేస్తున్న సదాకేశవరెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: అనాథలు వృద్ధులను హక్కును చేర్చుకొని వారికి సహాయ సహకారాలు అందించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి తెలిపారు. బుధవారం మడ్‌పోర్ట్ లోని వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : కొంతం దీపిక

జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో సమావేశమై కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో చెత్తా, చెదారం పేరుకుపోకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సూచించారు. బుధవారం ఆమె తాతాచారి కంపౌండ్‌లో శానిటేషన్ సూపర్ వైజర్లు, జవాన్లు,ఎస్.ఎఫ్.ఏ.స్వచ్ఛ్ ఆటో డ్రైవర్స్‌తో సమావేశమై పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధికారులు ధనా గౌడ్, జహింగీర్, ప్రేమ్, గబ్బార్ పాల్గొన్నారు.

తులసీ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు సకాలంలో జరిపించాలి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : తులసీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలను సకాలంలో నిర్వహించాలని స్థానిక బస్తీ వాసులు కోరుతున్నారు. గత 6సంవత్సరాలుగా ఏకగ్రీవంగా సంక్షేమ సంఘం కొనసాగుతూ వస్తుందని ప్రసుత్తం అధ్యక్షుని పదవి కాలం ముగియడంతో తిరిగి కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలను త్వరగా నిర్వహించాలని కోరుతున్నారు. కాలనీ వాసులు అంకిత్ సింగ్, విజయ్‌కుమార్, వెంకటరమణ చారి, కిసన్ సింగ్, కిషోర్ కుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక పద్యనాటకాలను పరిరక్షించుకోవాలి

-సిబిఐ కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ

కార్యక్రమంలో పాల్గొన్న సిబిఐ కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర, నాటకరంగ అభివృద్ధి సంస్థ , కల్పన కళా నికేతన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా పద్యనాటకోత్సవం కార్యక్రమం గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత, రంగస్థల కళాకారుడు దొంతి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని "శ్రీకృష్ణ రాయబారం" లో కర్ణ సందేశం పౌరాణిక పద్యనాటకం 'సత్యహరిశ్చంద్రీయమ్" లో కాటి దృశ్య కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. శ్రీకృష్ణుడుగా వేదవ్యాస వెంకటేశు, కర్ణుడుగా దొంతి జంగయ్య గౌడ్, సత్యహరిశ్చంద్రుడుగా జటగొని శ్రీనివాస్ తమ తమ పాత్రలని అద్భుతంగా నిర్వహించారు. సంగీతాన్ని భాస్కర్ రావు అందించగా, ఆహార్యం, మేకప్ పరమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిబిఐ కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ హాజరై అద్భుతంగా నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో బాలబంధు. ప్రముఖ కవి, రసమయి సంస్థ అధ్యక్షులు ఎం కె.రాము, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రముఖ న్యాయవాది పి. శ్రీనివాసరావు , ప్రముఖ వ్యాపారవేత్త, అయోధ్య రామయ్య గారు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రముఖ కళ పేరిణినృత్యం

- ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ

పేరిణినాట్య శిక్షణా శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మామిడిహరికృష్ణ, రంజిత్‌కుమార్ తదితరులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కాకతీయుల కాలంనుండి గొప్ప ఆదరణ, అభిమానాన్ని చూరగొన్న, శరీరాన్ని గగుర్గొల్పే నృత్యవిన్యాస కళ పేరిణి నృత్యమని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. రవీంద్రభారతి ప్రాంగణంలోని కళాభవన్‌లో తన కార్యాలయంలో బుధవారం ఈ నెల 24నుండి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ సంయుక్తంగా 45రోజులపాటు ఉచితంగా నిర్వహించబడే పేరిణినాట్య గురుశిష్య పరంపర-2 వేసవి శిక్షణాశిబిరం పోస్టర్‌ను హరికృష్ణ పేరిణి నాట్యాచార్యుడు రంజిత్‌కుమార్, నవ్యజ, శ్రవణ్‌రాజు, లోహిత్, గురుదేవ్, వైష్ణవి, తేజస్విని తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. పేరిణికి ప్రాణంపోసిన వృత్తరత్నవళి రచయిత జయపసేనాని ఈ కళను నేటితరానికి అందించారని తెలిపారు. రామప్ప దేవాలయ శిల్పభంగిమలు నేటికీ పేరిణి నాట్యశిల్పాలుగా సాక్షాత్కరిస్తున్నాయని, పద్మశ్రీ నటరాజ రామకృష్ణ సంవత్సరాల పరిశోధనల కృషిఫలితమే పేరిణినాట్యం ఆవిష్కరించబడిందని హరికృష్ణ వివరించారు. ఈ శిక్షణాశిబిరంలో పేరిణినాట్యంలో నూతన అంశాల రూపకల్పన, కొత్త కళాకారులకు తాళాలపై అవగాహన, కూర్పు తదితర అంశాల బోధన ఉంటుందన్నారు. ఇందులో ఔత్సాహిక యువకులు, విద్యార్థులు పాల్గొని పేరిణినృత్యాన్ని నేర్చుకొని భావితరాలకు అందించాలని కోరారు.

రాందేవ్ ఆసుపత్రికి ఆదరణ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం...

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ఆదరణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 22వ వార్షికోత్సవ సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో భాగంగా రాందేవ్‌రావ్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్‌ని ఈ సంవత్సరం ఎక్సలెన్స్ అవార్డును ఆదరణ ఫౌండేషన్ వారు ప్రకటించారు. ఈ అవార్డు కొరకు వ్యవస్థపాక అధ్యక్షులు రఘునాథ్ బాబు, రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్‌ని, ఆసుపత్రి సీనియర్ మేనేజర్ కల్పనని ఈ అవార్డు ను ప్రధానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అత్యం త అనుభవం కలిగిన వైద్య రంగంలో 50 సంవత్సరాల అనుభవం కలిగిన, దేశ రక్షణలో 30 సంవత్సరాల తమ జీవితాలను త్యాగం చేసిన కమలాకర్, ఆర్మీ నుండి రిటైర్ అయ్యాక రాందేవ్‌రావ్ చారిటబుల్ ఆసుపత్రి అభివృద్ధిలో తన అనుభవన్ని రంగరించి, రాందేవ్‌రావ్ ఆసుపత్రిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో, తద్వారా సమాజాన్ని సేవ చెయడంలో ముందుంటారు.నిరాడంబరుడు, వినయశీలి అత్యంత క్రమశిక్షణ కలిగిన,ఆదర్శవంతమైన నాయకున్ని సత్కరించుకోవడం ఆదరణ ఫౌండేషన్ భాగ్యంగా భావిస్తుందనీ నిర్వాహకులు తెలియజేశారు.

సంస్కృతి సంప్రదాయాలే తరగని సంపద : దైవజ్ఞశర్మ

నాంపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ప్రతీఒక్కరూ మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కాపాడుకోవాలని, అవే మనకు ఎన్నటికీ తరగని జాతిసంపదని ప్రఖ్యాత సంఖ్యాశాస్త్ర నిపుణుడు, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ ఉద్బోధించారు. ఉజ్వల సంస్థ రాష్ట్ర రాజధానితోపాటు దేశరాజధాని ఢిల్లీలో కూడా వివిధ ప్రముఖ సాంస్కృతిక, సంప్రదాయ కళాప్రదర్శనలు నిర్వహిస్తూ ఆయారంగాల్లోని వారిని ప్రోత్సహించడం హర్షదాయకమని, ముమ్ముందు జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సంస్థకు, నిర్వాహకుడు సతీష్‌కు శుభాశీస్సులందజేశారు. ప్రముఖ సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవాసంస్థ ఉజ్వల ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ సహకారంతో సీనియర్ పాత్రికేయుడు ఎన్.సత్యనారాయణ యాదవ్ (సతీష్) నేతృత్వంలో వివిధరంగాల్లో విశేషసేవలందించిన ప్రముఖులకు ఉజ్వల ఉగాది నంది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దైవజ్ఞశర్మ విశిష్ట అతిథులు కేరళ జ్యోతిష్యనిపుణుడు శివనరసింహన్ తాంత్రి, పారిశ్రామికవేత్తలు పార్థసారథిరెడ్డి, బాలరాజ్‌గౌడ్, గురుస్వామి రాజు, వసంతరాయులు, శ్రీలత, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులతో కలిసి ఆయారంగాల్లో అద్వితీయ సేవలందిస్తున్న సేవామూర్తులను ఘనంగా సత్కరించి ఉజ్వల ఉగాదినంది పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.

ఉజ్వల ఉగాదినంది పురస్కారంతో సేవామూర్తులను సత్కరిస్తున్న దైవజ్ఞశర్మ, శివనరసింహన్, పార్థసారథిరెడ్డి, లక్ష్మి తదితర అతిథులు

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో నష్టపోతున్న వారికి న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రాంతంలో చేపడుతున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో నష్ట పోతున్న మజీద్, దర్గాలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడంతో పాటు తగిన న్యాయం చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లి చౌరస్తాలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో నష్టపోతున్న ఇండ్ల స్థలాల యజమానులకు మజీద్,దర్గాలు, గ్రేవ్ యార్డ్‌లకు నష్టం జరుగకుండా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కారిడార్ నిర్మాణంలో ప్రైవేట్ స్థలాలతో పాటు ప్రార్థన స్థలాలు కూడా నష్టపోతున్నాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిలా ్ల కలెక్టర్ హెచ్ఎండిఏ, రెవెన్యూ, ఉన్నతాధికారులతో చర్చించి ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం బోర్డు అధ్యక్షుడు అజ్మత్ హుస్సేన్, సిరాజ్, షకీబ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి దర్గాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

శతవసంత కుసుమాచరం ఆచార్య బిరుదురాజు రామరాజు

-తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు

నాంపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : పల్లెపదాల్లో పామరజనాల్లో ఫరిడవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్వాన్ని దాక్షినాస్యభాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదక్షులు, శతవసంత కుసుమాచరం ఆచార్య బిరుదురాజు రామరాజు అని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందారావు ప్రస్తుతించారు. సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం సంయుక్తంగా నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో భాషానిలయం గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు సభాధ్యక్షతన నిర్వహించిన బిరుదురాజు రామరాజు శతజయంతి-సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిత్యానందరావు ప్రసంగిస్తూ జానపదాన్ని అందలం ఎక్కించి అక్షరాభిషేకం చేసిన అమృతమూర్తని, జానపదం జ్ఞానపదమంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధనా విభాగంగా విరాజిల్లుతూ మూడు నాలుగు వందలకుపైగా పరిశోధనలు గ్రంథాలు వెలువడడానికి చూపిన దోవ రాజమార్గమన్నారు. ఎక్కడో మూలుగుతున్న ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్యాలను ఎన్నింటినో సేకరించి వెలుగులోకి తెచ్చిన పరిశోధకకర్తని కొనియాడారు. అలాగే ఎన్నో అపూర్వగ్రంథాలను తొట్టతొలిసారిగా లోకానికి పరిచయం చేశారని, మరుగుపడిన మాణిక్యాలను చరికెక్కిన చరితార్థులుగా మార్చగలిగిన పరుశవేధితనం ఆశ్చర్యదాయకమని తెలిపారు. ఆయన కాంగ్రెస్ కార్యకర్తగా ఉద్యమాల్లో చూపిన తెరువ, కనబరిచిన ఆసక్తి, సమాజ గనమానపట్ల వారికున్న అవగాహనకు దర్పణమని వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ అధ్యక్షుడుగా, అధ్యాపకుడుగా, ఆచార్యుడుగా చూపిన ధీక్షాదక్షత లు, కాకతీయ విశ్వవిద్యాలయ ఆవిర్భావంలో రూపురేఖలు తీర్చిదిద్దిన ఆయన సామర్థ్యం, దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయం, అనితరసాధ్యమని స్పష్టం చేశారు. ఎవరినీ యాచించని ఆత్మాభిమానం, నిలబెట్టుకున్న ఆత్మగౌరవం అభినందనీయం, అపూర్వాంశమన్నారు. అఖిలభారతస్థాయిలో జాతీయ పరిశోధనాచార్యులుగా రామరాజు పొందిన అరుదైన గౌరవం తెలుగునాట అద్వితీయం, నిరుపమానమని పేర్కొన్నారు. బిరుదురాజు రామరాజు లెక్కకుమిక్కిలిగా పొందిన సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు జీవితంలో పండించుకున్న ఉన్నతత్వానికి, సాధించుకున్న ఉత్తమమత్వానికి ఎత్తిన విజయకేతనమని విశదీకరించారు. అనంతరం సాహిత్య అకాడమీ తెలుగుసలహా మండలి సంచాలకురాలు సి.మృణాళిని స్వాగతోపన్యాసం కావించగా అమ్మంగి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిరుదురాజు రామరాజు సారస్వత వ్యాసములను ఆవిష్కరించారు. తదపరి రెండు సమావేశాల్లో సదస్సు నిర్వహించగా సాయంత్రం ముగింపు సమావేశంలో బిరుదురాజు రామరాజు శతజయంతి స్మారక సంచిక నివాళిని ఆవిష్కరించారు.

ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన ఫిర్జాదిగూడ బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి , తదితరులు

మేడిపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త; ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ డా దాసోజు శ్రావణ్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాంపల్లిలోని రెడ్ రోస్ గార్డెన్ నందు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులు గా హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి పీర్జాదిగూడ బిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్కా వెం కటరెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బిఆర్ ఎస్ ప్రధాన కార్యద ర్శి ఎడవల్లి రఘునందన్ రెడ్డి , నాయకులు మనోరంజన్ రెడ్డి , నిర్మల, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్ పాల్గొన్నారు.

రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడ్‌మెట్, రాచకొండ కమిషనరేట్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆర్ పి సి సి ఎస్(రాచకొండ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ) 2025 క్యాలెండర్‌ను రాచకొండ పోలీస్ కమిషనర్ ఆర్ పీసీసీఎస్ అధ్యక్షుడు సుధీర్ బాబు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ పీసీసీ ఎస్ కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం 2024-25 ఆడిట్‌ను త్వరితగతిన ప్రారంభించి, సభ్యులకు త్రిఫ్ట్ పైన వడ్డీ, షేర్‌లపై డివిడెండ్ త్వరలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్ (అడిషనల్ డీసీపీ అడ్మిన్), ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్లు శ్రీ సంగి వలరాజు, రవీందర్ రెడ్డి, సువర్ణ, లక్ష్మీ ప్రసన్న , సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

వనస్థలిపురం డివిజన్‌లో గావ్ చలో బస్తీ ఛలో కార్యక్రమం

గావ్ ఛలో బస్తీ చలో కార్యక్రమంలో బిజెపి నాయకులు

వనస్థలిపురం ఏప్రిల్ 16,ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వనస్థలిపురంలో గావ్ ఛలో, గావ్ ఛలో కార్యక్రమాన్ని బి.జె.పి.నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా కాంప్లెక్స్ సమీపంలోని శ్రీ మహంకాళి అమ్మ ఆలయం శుద్ధి కార్యక్రమం,అయోధ్య కరసేవకులు దామోదర్ రెడ్డి కి చిరు సత్కారం,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర పథకం ద్వారా ఋణం పొందిన రాజేశ్వరి గారి ఆర్.కె.సారీస్ కలెక్షన్ దుకాణం సందర్శన,బి.జె.పి.జేష్ఠ కార్యకర్త నర్సింహచారి ని ఆయన నివాసంలో కలసి చిరు సత్కారం, కాపు సంఘం నాయకులు జవహర్ ను కలవడం తదితర కార్యక్రమాలు నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగా రెడ్డి,మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్ కుమార్ గౌడ్,కొత్త రవీందర్ గౌడ్,జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నూతి శ్రీనివాసరావు, తడకమల్ల విజయ్ కుమార్,నాయిని శ్రీకాంత్ రెడ్డి,కాటం క్రాంతి గౌడ్ ,మాధవి, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రవణ్‌ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సాయిజన్ శేఖర్

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, నాయకులు సాయిజన్ శేఖం

నాచారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు దాసోజు శ్రవణ్ తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదాలతో బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్‌తో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీదాసోజు శ్రవణ్‌కు అభినందనలు తెలిపిన హరి

దాసోజు శ్రావణ్‌కు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న ఆలకుంట హరి

తార్నాక, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ ను బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆలకుంట హరి కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇస్తారని మరోసారి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రుజువు చేశారని హరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, దూగుంట్ల నరేష్,వీరేష్ తదితరులు పాల్గొని శ్రావణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్టర్ పన్నులలో వడ్డెరలకు హక్కులు కల్పించాలి : వరికుప్పల శ్రీశైలం

తుర్కయంజాల్ ఏప్రిల్ 16 (ప్రభాత వార్త)

వడ్డెర రిజర్వేషన్ కాంట్రాక్టర్ పన్నులలో ప్రత్యేక రిజర్వేషన్ వడ్డెర వాళ్ళకి ఇవ్వాలి పూర్తి హక్కులు కల్పించాలని వరికుప్పల శ్రీశైలం పేర్కొన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ విలేకరుల సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం(రాజు) వడ్డెరకుల నాయకులతో పాల్గొని వారు మాట్లాడుతూ... నాగార్జునసాగర్ డ్యాం కట్టింది వడ్డెరలు 1965 ప్రధాని ముఖ్యమంత్రి నెహ్రూ ఉన్నప్పుడు శ్రీశైలం డ్యాం కట్టింది వడ్డెరవాళ్ళు , గోల్కొండ కోట కట్టిందికూడా వడ్డెరవాళ్లు లేకుంటే ఏ కన్స్ట్రక్షన్ ఇల్లు కూడా కట్టలేదు ఏ డ్యాములైన కట్టే నాధుడే లేడు కనుక వడ్డెర వాళ్లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. క్వారీలు, గుట్టలపై వడ్డెరదారులకే పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి నేటికి 77 ఏళ్లు గడచినా వడ్డెర కులాలకు బతుకులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టుల్లోనూ 30 శాతం పనులు ఇచ్చి కేటాయించి, రూ.5 కోట్ల వరకు ఎలాంటి ఈఎండీ లేకుండా పనులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన వడ్డెర వృత్తిదారులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా

ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటరమణ, జిల్లా కార్యదర్శి వరుకుప్పల కుమార్, యాచారం మండల అధ్యక్షుడు గండికోట వెంకటేష్, రాష్ట్ర కన్వీనర్ గోవుల పాంచన్ శ్రీను, రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షుడు బోదాసు నరసింహ, అడ్వకేట్ ఓయూ వల్లపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాటక రంగ దినోత్సవ వేడుకలు

ఉప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు నాటక రంగం తొలి నాటకకర్త, దర్శకుడు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎ. రవిప్రసాద్, సమన్వయకర్త కె.గీత, తెలుగు విభాగం అధిపతి జె.విశ్వనాదకుమార్ మాట్లాడుతూ అధునిక ఆంధ్ర సమాజ పితామహుడిగా, హేతువాదిగా, మొట్టమొదటి వితంతు వివాహం జరిపించిన వ్యక్తిగా కందుకూరి వీరేశలింగం పంతులు ఎంతో పేరు సాధించారని కొనియాడారు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అద్యాపకులు పి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో నాటక రంగ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న తెలుగు విభాగం అధిపతి డా.జె.విశ్వనాద్‌కుమార్ తదితరులు

బ్రాహ్మణ సంఘాల సమన్వయకర్తగా బసవరాజు శ్రీనివాస్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: దశాబ్ద కాలంగా దేశవ్యాప్తంగా సంఘ సేవ, సామాజిక సేవలందిస్తున్న బసవరాజు శ్రీనివాస్ ని సమన్వయ కర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాల సబ్యులతో నాగోల్ డివిజన్ బండ్లగూడలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రాహ్మణుల తరఫున, సంఘాల తరఫున ప్రబుత్వంతో సమాజంలో బ్రాహ్మణుల పై జరుగుతున్న దాడుల పరిరక్షణకు ఈ సమన్వయ కమిటీ ద్వారా ముందుకు వెళతామని అన్నారు. అన్ని సంఘాల వారు కార్యక్రమాలు చేసుకుంటూ బ్రాహ్మణుల సమస్యలు, హక్కుల కొరకు చేపట్టే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపతిరావు, దర్శనం శర్మ, ప్రమోద్ కొఠారి, మునిపల్లె శ్రీనివాస్, వెన్నంపల్లి జగన్ మోహన్‌శర్మ, మోత్కూరు రాము, జోషి గోపాల్ శర్మ, నందిరాజు లక్ష్మీనారాయణ, వైష్ణవి ప్రసాద్, గోపికృష్ణమాచార్యులు, వక్కలంక శ్రీనివాస్, ఎస్‌టి.చారి, కృష్ణ

బసవరాజు శ్రీనివాసులు సన్మానిస్తున్న నాయకులు

మోహన్, దేశాయ్, ఉప్పల బాలసుబ్రమణ్యం, వనం కృష్ణవేణి, నరేంద్రచారి, బండారు రాంప్రసాద్‌రావు, రాఘవరావు, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డిని కలిసిన మీర్‌పేట్ సాయిబాబా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

సరూర్‌నగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మూడు పర్యాయాలు మంత్రిగా పని చేసిన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డిని బుధవారం ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన శ్రీ దత్త సిద్ధాంత ఆదికర్త, మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ కలిశారు. పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, సాయి లలిత్‌లతో కలిసి శ్రీనగర్‌లోని మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన స్వామీజీ సబితా ఇంద్రారెడ్డిని కలిసి సాయిబాబా శాలువాతో సన్మానించారు. అనంతరం స్వామీజీ ఇటీవల పీఠంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చండీహోమానికి సంబంధించిన భస్మాన్ని, శ్రీరామ నవమి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించి పూజించిన అక్షింతలను అందజేశారు. పీఠాధిపతిగా తాను రచించిన ఆదిత్య హృదయం, వినాయక ప్రతకల్పం, సాయిబాబా శ్రవణ మంజరి, అర్థాలతో కూడి సాయిబాబా హారతులు, సాయిబాబా చాలీసా తదితర పుస్తకాలను సబితారెడ్డికి అందజేసి వేద మంత్రోచ్చారణలతో ఆమెకు ఆశీర్వచనం చేశారు. ఆ తర్వాత

ఆధ్యాత్మిక పుస్తకాలను, ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

స్వామీజీ ఈ నెల 23న మీర్‌పేట్ పీఠంలో అదే విధంగా 24, 25 తేదీల్లో జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్‌లో తలపెట్టిన శుభ కార్యాలకు హాజరుకావాలని కోరుతూ సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఉప్పల్‌లో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఉప్పల్ ఈస్ట్ కల్యాణపురిలో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు దృశ్యం.

ఉప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలోని ఈస్ట్ కల్యాణపురిలోని సర్వేనెం.789లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం ఉదయం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహసీల్దార్ టి.వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐలు సామ్సన్ పాల్, ఎం.అశ్వినిగౌడ్, జూనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఎం.అలివేలు, సిబ్బంది సత్యనారాయణ, స్వామి భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. సర్వేనెం.789లోని ప్రభుత్వ స్థలం అక్రమించి నిర్మించిన మూడు గదులతోపాటు, ప్రహరిగోడ కూల్చివేసినట్లు ఆర్ఐ అశ్వినిగౌడ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వాణిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గర్భిణీ మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన

గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడి టీచర్లు దృశ్యం.

రామంతాపూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : గర్భిణీ మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 8వ తేది నుంచి 22 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రామంతాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ రవిత తెలిపారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం సూపర్‌వైజర్ రవిత మాట్లాడుతూ పిల్లలో పోషక ఆహారలోపం లేకుండా అంగన్‌వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందజేస్తున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడి టీచర్లు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి బన్నాల గీత విరాళం

అయ్యప్ప ఆలయ పునః నిర్మాణానికి విరాళం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత దంపతులు

రామంతాపూర్,ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రామంతాపూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ పునః నిర్మాణానికి చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు బుధవారం ఆలయ కమిటి నేతలకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తామని తెలిపారు. ఆలయంలో భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు మురళీధర్‌నాయర్, రేవు నరసింహా కురుమ, నామ్ రాజిరెడ్డి, నగేష్‌గుప్త, అరుణ్ సాయి, రామేశ్వర్‌గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తులసిరామ్‌కు ఘన నివాళి

అత్తాపూర్ ఏప్రిల్ 16,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కీ"శే" వి. తులసిరామ్ 5వ వర్ధంతి కార్యక్రమం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మహనీయుల జయంతి కమిటీ సభ్యులు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ,పోయిల జీవన్ దాస్,పచ్చ శ్రీనివాస్,దాసరి రమేష్, మంగలారం శ్రీనివాస్,పత్యార నర్సింహ,వేము వందనం, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్,పంభాల రాజు, పోయిల మోహన్ రావు, ఇట్యాల వెంకటేష్, బలరామ్, సంజీవ, ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం జనార్దన్,ప్రసాద్,సంతోష్, చాంద్,నరేష్,బబ్లు,కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాఘవాచారి

సైదాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్‌కు స్వర్ణకార సంఘంనరాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రత్నమాచారి, రాష్ట్ర కార్యదర్శి వింజమూరి వెంకటాచారి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు నర్సింహాచారి, సుంకోజు పోతులూరి చారి, పెరికేటి నాగరాజు చారి, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముర్తి గోవర్ధనాచారి, నాయకులు కన్నకం టి రామాచారి, మారోజు సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న స్వర్ణకారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాచారి

తాగునీటిపైపులైన్ పనులు పూర్తయిన అనంతరం రోడ్ల నిర్మాణం

-కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ మాధవనగర్‌లో త్రాగునీటి పైపులైన్ పనులను కార్పొరే టర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. మాధవనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ స్థానికుల వినతి మేరకు మొదటగా వాటర్ పైపులైన్ పనులు చేపడుతున్నారు. వాటర్‌పైపులైన్ పనులు పూర్తయిన తర్వాత సిసి రోడ్ల నిర్మాణం చేపడుతామని కార్పొ రేటర్ కొత్తకాపు అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల్‌రెడ్డి, శ్రీపద్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి : కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ ప్రియదర్శిని పార్కు సమీపంలో రూ.595 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్న ప్రదేశాన్ని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా బ్రిడ్జి నిర్మాణం వల్ల స్థానికంగా ట్రాఫిక్ సమస్యలకు విముక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శివకుమార్ నాయుడు, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, సిఇలు రత్నాకర్, కోటేశ్వరరావు, ఇఇ నారాయణ, రవిశంకర్, డిసి సేవాలాల్, డిఇలు కార్తిక్, వెంకట్ కిరణ్, రవిచంద్, ఏఎంహెచ్ఓ నాగేశ్ నాయక్, ఎఇలు సతీష్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

అగ్ని ప్రమాద బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి : కార్పొరేటర్

సైదాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: సింగరేణి కాలనీలో షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసె కాలిపోయిన విషయం తెలుసుకున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి బుధవారం సైదాబాద్ ఎమ్మార్వో జయశ్రీతో కలసి సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు సూచించారు. అనంతరం బాధితులకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యుడు అమర్నాథ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గిరిధ ర్‌రెడ్డి, మహేష్, గోవింద్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సేవా కార్యక్రమాలు అభినందనీయం: మధుయాష్కి

మంచినీరు అందజేస్తున్న మధుయాష్కి, దయానంద్ గుప్తా

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. వేసవికాలం బాటసారులకు దాహం తీర్చడానికి చైతన్యపురిలో చలివేంద్రం ఏర్పాటు చేయగా మధుయాష్కిగౌడ్‌తో కలిసి ఎమ్మెల్సీ బొగ్గారాపు దయానంద్‌గుప్తా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదాచార్లకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ హెల్త్ క్యాంప్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా, బొగ్గారాపు శరత్‌చంద్ర, డివిజన్ కాంగ్రెస్ నాయకులు దాము మహేందర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ కాలనీ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి ఎన్నిక



హనుమాన్ కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన కృష్ణారెడ్డిని సత్కరిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

ఉప్పల్ డివిజన్ హనుమాన్ కాలనీ కమిటి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి నేతలు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డిని కలిశారు. కాలనీ నేతలను ఆయన సత్కరించారు. కాలనీ గౌరవ అధ్యక్షునిగా గంటా రవీందర్‌రెడ్డి, అధ్యక్షునిగా కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షునిగా ఎనుగు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తూర్పునూరి నవీన్ కుమార్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా తరువు రమేష్, కోశాధికారిగా తండు రాము గౌడ్, ఆర్గనైజర్‌గా ఎస్‌కె ఖాసీంవలీ, సాంస్కృతిక కార్యదర్శులుగా పెద్ది అమరేందర్‌రెడ్డి, కనికె శ్రీరాములు, కార్యవర్గ సభ్యులుగా రెడ్డి రామచంద్రారెడ్డి, విజయ్‌కుమార్, గోదె సత్యనారాయణ, ముఖ్య సలహాదారుడిగా చీపురుపల్లి నాగరాజు నియమితులైనట్లు అధ్యక్షుడు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీలలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కాలనీలో ప్రజా సమస్యల ద్యేయంగా ముందుకు సాగాలని, అన్ని వర్గాల సంక్షేమానికి కమిటి నేతలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు.